రైతులకు న్యాయం చేయకుంటే ....

హైవే పనులు అడ్డుకుంటాం

2013 భూ సేకరణ చట్ట ప్రకారం హైవే బాధితులకు పరిహారం చెల్లించాలి

రేణిగుంట- నాయుడుపేట హైవే నిర్వాసితులకు అరకొర పరిహారం తగదు

- సిపిఐ, ఎపి రైతు సంఘం..

విశాలాంధ్ర - రేణిగుంట: రేణిగుంట- నాయుడుపేట హైవే పనులతో భూములు కోల్పోయిన రైతులకు సరైన న్యాయం చేయకపోతే రోడ్డు పనులు అడ్డుకుంటామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.జనార్ధన్ ప్రభుత్వాన్ని హెచ్చ రిం చారు. శనివారం ఏర్పేడు మండల సీతా రాంపురం రైతులతో జరిగిన సమావేశంలో రైతులకు న్యాయం చేసేలా, సిపిఐ, రైతు సంఘం అండగా ఉంటా యని భరోసా ఇచ్చారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూమి విలువ కు మూడు రెట్లు పరిహారం చెల్లిం చాల్సి వుందని, ఆమేరకు 50 లక్షల చెల్లించాల్సి ఉండగా కేవలం 16 లక్షలు మాత్రమే చెల్లిస్తామని చెప్పడం, రైతులను, బెదిరించడం తగదని వారు పేర్కొన్నారు. జిల్లా జాయి ంట్ కలెక్టర్ వాస్తవాలను పరిశీలించి భూసే కరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని లేనిచో రోడ్డు పనుల ను ముందుకు సాగనివ్వమని పేర్కొన్నారు. హైవే నిర్మాణానికి తాము అడ్డు అడ్డంకి కాదని, అయితే రైతాంగానికి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

మంత్రి రామచంద్రారెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంజెం గ్రూప్ డైరెక్టర్ మయూర్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి శ్రీకాళహస్తి ఎంజెం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ సంక్రాంతి శుభాకాంక్షలను తెలియ జేశారు. మక రజ్యోతి పర్వదిన సందర్భంగా మంత్రి స్వగ్రామం యర్రావారిపాలెంలో వున్న అయ్యప్ప దేవాలయం సందర్శించి మంత్రికి సం క్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఎంజిఎం హాస్పిటల్‌ని సందర్శించ వల సందిగా మంత్రిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వారితో ఎంజిఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా శ్రీ గోదాకల్యాణం ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు

విశాలాంధ్ర -తిరుపతి : పవిత్రమైన ధనుర్మాసం ముగింపు సందర్భంగా తిరుపతిలోని అన్నమాచార్యకళా మందిరంలో శనివారం శ్రీగోదాకల్యాణం వైభవంగా జరిగింది. ధనుర్మాసంలో టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా గల 250 కేంద్రాల్లో నెల రోజుల పాటు ప్రముఖ పండితులతో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు.ముందుగా శ్రీగోదాదేవి(ఆండాళ్), శ్రీరంగనాథస్వామివారి ఉత్సవర్లను వేదికపై కొలువుతీర్చారు. అనంతరం శాస్త్రోక్తంగాకల్యాణఘట్టం నిర్వహించారు. వేద పారాయణదారుల వేద పఠనం ,అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు గాత్రసంగీతం నడుమ స్వామి, అమ్మవార్లకల్యాణం వైభవంగా జరిగింది.అన్నమాచార్యకళామందిరంలో ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోనిఅన్నమాచార్యకళామందిరంలో డిసెంబరు 17 నుంచి దాదాపు నెల రోజుల పాటు జరిగిన తిరుప్పావై ప్రవచనాలు శనివారం ముగిశాయి. తిరుపతికి చెందిన ప్రముఖ పండితులు శ్రీ చక్రవర్తి రంగనాథన్ ఇక్కడ తిరుప్పావై ప్రవచనాలు వినిపించారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఎఫ్ఏసిఏఓ బాలాజి, శ్వేత సంచాలకులు ప్రశాంతి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పురుషోత్తం, ప్రోగ్రాం అసిస్టెంట్ కోకిల, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

జనవరి 15న టిటిడి పరిపాలనా భవనంలో గోదా కల్యాణం

విశాలాంధ్ర -తిరుపతి : ధనుర్మాసం ముగిసిన మరుసటి రోజైన జనవరి 15వ తేదీ ఆదివారం సాయంత్రం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలో గల మైదానంలో గోదా కల్యాణం జరగనుంది. సాయంత్రం 6.45 నుంచి రాత్రి 8.45 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. శ్రీకృష్ణస్వామి, ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి అర్చకస్వాములు వేడుకగా కల్యాణం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఎస్వీ సంగీత కళాశాల ఆధ్వర్యంలో గోదా కల్యాణం నృత్యరూపకం ప్రదర్శిస్తారు. చివరగా గోవిందనామ సంకీర్తనతో కార్యక్రమం ముగుస్తుంది.

తిరుపతి జిల్లా డిసిఇబి సెక్రటరీకి అపుస్మా సన్మానం

విశాలాంధ్ర -తిరుపతి : నూతన జిల్లాలకు అనుగుణంగా జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శులను నియమించుకోవాలని కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి శేఖర్ ఈ సందర్భంగా తిరుపతి ముత్యాల రెడ్డి పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వంశీ రాజు ను నూతన డిసిఇబి సెక్రెటరీగా నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన డిసిఇబి సెక్రెటరీ అర్ వంశీ రాజాను ఎస్. సి. ఈ. ఆర్. టి డైరెక్టర్ డాక్టర్ బీ.ప్రతాప్ రెడ్డి, అప్పుస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు మరియు విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథ్ రెడ్డి, అప్పుస్మా అన్నమయ జిల్లా మెంటార్ ఆది నారాయణ రెడ్డి, నెత్తి కుప్పం ప్రభుత్వ పాఠశాల హెడ్ మాస్టర్ సురేష్ తదితరులు కలసి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరీక్షల విభానాన్ని పటిష్టపరిచి విద్యా రంగం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

నారావారి పల్లెకు మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ శనివారం టీడీపీ నాయకులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారి పల్లెకు వెళ్లారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు నిర్వహించిన టీడీపీ నాయకుల సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఎన్నికలపై సమీక్షించారు. అనంతరం నారా లోకేష్ బాబుకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులను అభినందించిన నారా లోకేష్

విశాలాంధ్ర -పుంగనూరు : శాసనమండలి సభ్యులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుటుంబ సభ్యులతో సొంత ఊరిలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడానికి నారావారిపల్లెకు విచ్చేయడం తో పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి నేతృత్వంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో నారా లోకేష్ ను శనివారం రోజున కలవడం జరిగింది. నియోజకవర్గ పరిధిలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతిష్టంగా పార్టీ గెలుపు కోసం వైయస్సార్ పార్టీ ప్రభుత్వం పైన రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పైన పోరాటం చేస్తున్నారని అభినందించడం జరిగింది వైయస్సార్ పార్టీ ప్రభుత్వం వలన జైలుకు వెళ్లి విడుదలైన సామాజికవేత్త టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాషను ప్రత్యేకంగా అభినందించి నియోజకవర్గ పరిధిలో పార్టీ గెలుపు కోసం మైనార్టీలను చైతన్యం చేసి ముందుకు వెళ్లాలని సూచించడం జరిగింది తెలుగుదేశం పార్టీ జెండా పుంగనూరు నియోజకవర్గంలో ఎగరవేల్చిన అవసరం ఎంతైనా ఉందని పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్య నిర్వాహ కార్యదర్శి శ్రీకాంత్ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు బాలాజీ రాయల్ రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు పార్టీ నాయకులు సీవీ రెడ్డి పోలీస్ గిరి మోహన్ రెడ్డి మాధవరెడ్డి ప్రసాద్ స్వామి సద్దాం నూరుల్లా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర

- మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెదేపా అధినేత చంద్రబాబు సంక్రాంతి శుభకాంక్షలు తెలిపారు. తిరుపతి జిల్లాలోని నారావారిపల్లెలో నిర్వహించిన 'భోగి ' వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జీవో నం.1 కాపీలను భోగి మంటల్లో వేసి జగన్ సర్కార్‌కు వ్యతిరేకంగా చంద్రబాబు నిరసన తెలిపారు. పనికిరాని వస్తువులన్నీ 'భోగి' మంటల్లో వేశామన్నారు. భోగి మంటల అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడారు. తెలుగు రాష్ట్రాన్ని సాధించి పెట్టింది పొట్టి శ్రీరాములు అయితే.. వారికి గౌరవం తీసుకొచ్చింది ఎన్టీఆర్. నాడు ప్రోత్సహించిన ఐటీ సెక్టార్ ఉత్తమ ఫలితాలను ఇచ్చింది. తెలుగు యువత ఈ అవకాశాన్ని అంది పుచ్చుకుంది. కొందరు ఈరోజు కోసం బతుకుతారు.. మరికొందరు రేపటి కోసం బతుకుతారు.. కానీ నేను మీ భవిష్యత్ కోసం బతుకుతానని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇవన్నీ గుర్తించే జీ-20 చర్చల సందర్భంగా ప్రధానికి ఒక సూచన చేశాను.. 2047 వరకు ఒక విజన్ సిద్ధం చేసుకోవాలని కోరాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు పులివర్తి నాని, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

కొలని దోపరికి గొబ్బిళ్ళో యదుకుల స్వామికిని గొబ్బిళ్ళో...

విశాలాంధ్ర - తిరుమల: శ్రీ వేంకటేశ్వర స్వామి వారి "సహస్ర దీపాలంకరణ" సేవ లో శనివారం సాయంత్రం శోభారాజు వారి శిష్యులతో సంకీర్తనాలాపన చేశారు. "కొలని దోపరికి గొబ్బిళ్ళో యదుకుల స్వామికిని గొబ్బిళ్ళో", వాడే వేంకటేశుడనే వాడే వీడు"అని శ్రీ వారి వైభవని అన్నమాచార్యుల వారు వర్ణించే సంకీర్తనను శోభారాజు గారు తన మృదుమధుర గానంతో శ్రోతలను ఆనందింపచేశారు. శోభారాజు కి గాత్ర సహకారం వారి శిష్యులు సువర్ణ, కుమారి అక్షయా అందించారు. కీబోర్డ్ సహకారం కళ్యాణ్, తబలా వాద్య సహకారం మంజునాథ్ అందించారు.

ఆబద్ధపు హామీలతో యువతను మోసం చేసిన జగన్

ఆంధ్రా యువతకు ఉద్యోగ భుక్తి లేదా

-బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అధికారంలోకి రావడానికి పచ్చటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతికి ప్రతీకలైన యవతరాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలతో పురుగొల్పి, అబద్ధపు హామీ లతో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతీ జనవరి ఒకటో తేదీ కల్లా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రా యువతకు ఉద్యోగ భుక్తి కల్పించాలనే ఉద్దేశం లేదా అని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న సుమారు ఐదు లక్షలకు పై చిలుకు గెజిటెడ్, నాన్ గెజిటెడ్ , ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టకుండా మోసగించిన జగన్మోహన్ రెడ్డి ఆంధ్రా యువతకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు తన సమర్థ నాయకత్వ పటిమతో, ఎంతోమంది దేశీయ, విదేశీ పెట్టుబడి దారులను ఒప్పించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేలా చేసి నిరుద్యోగ సమస్యకు చరమగీతం పాడి ఆంధ్రప్రదేశ్ యువత యొక్క భవితకు బంగారు బాట వేసిన విషయాన్ని ఎవ్వరూ విస్మరించలేరని జగన్మోహన్ రెడ్డి భజన బృందానికి గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోగతికి అవసరమైన సలహాలు సూచనలు అందించడానికి ఉపయోగపడతారనుకున్న మంత్రిమండలి లోని ఒక్కొక్కరు ఒక్కో రకంగా డ్యాన్స్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును ఎంత వీలైతే అంత వెనక్కు నెట్టడానికి జగన్మోహన్ రెడ్డితో కలిసి బాగానే కృషి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గడచిన మూడు సంవత్సరాలపాటు మొద్దు నిద్రలో ఉండి, ఒక్కటంటే ఒక్క కొత్త పరిశ్రమను తీసుకురాలేకపోయిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగ యువతకు క్షమాపణలు చెప్పాలని ఉమేష్ డిమాండ్ చేశారు. ఒక్క ఛాన్స్ ఇస్తే మీ జీవితాలలో అద్భుత ప్రగతిని చూపిస్తానని ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగ యువతకు ఆశలు పెట్టి, వారి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తరువాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నామమాత్రపు వేతనాలకు 'వాలంటీర్ల' నియామకాలు చేపట్టి యువ శక్తిని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. తమతమ విద్యార్హత లకు తగ్గ స్థాయిలో, కనీస వేతనం పొందగలిగే ఉద్యోగాలను సంపాదించుకోవడానికి అవసరమైన పరిశ్రమల స్థాపనకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయకుండా, కుట్ర పూరితంగా, దురుద్దేశంతో యువతను కారుచౌకగా ఐదు వేల రూపాయల వేతనానికే పనిచేసేలా చేసి యువ శక్తిని నిర్వీర్యం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన కష్టాల నుండి అప్పుడప్పుడే తేరుకొని కొత్తకొత్త ఆలోచనలతో ముందుకు వెళ్ళడానికి సమిష్టిగా కృషి చేస్తున్న ప్రజలలో విష బీజాలు నాటి, అధికారంలోకి వచ్చింది మొదలు అభివృద్ధిని అటకెక్కించి అరాచకానికి పెద్దపీట వేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చీకటి రోజులు దగ్గర వద్దాయని ఉమేష్ హెచ్చరించారు.

కవి సమ్మేళనంలో నెల్లూరు గాంధీకి సత్కారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర లలిత కళ పరిషత్ కవి సమ్మేళనంలో నెల్లూరు గాంధీకి సత్కారం లభించింది. శ్రీకాళహస్తీశ్వర లలిత కళ పరిషత్ పరిషత్ సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని కవి సమ్మేళనం గౌరవాధ్యక్షుడు డాక్టర్ రమణారెడ్డి, కార్యదర్శి పులి రాధాకృష్ణయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని కైకాల వారి వారి సత్రం నందు నిర్వహించారు. ఈ కవి సమ్మేళనం లో ప్రత్యేకంగా వాస్తు జ్యోతిష్య శాస్త్రవేత్త ప్రముఖ కీర్తిశేషులు నెల్లూరు కన్నయ్య దాస్ వారి కుమారుడు గేయ రచయిత నెల్లూరు గాంధీ ఆలపించిన గానం సభాస్థలిలో విజ్ఞులను, సబికులను, కవి పుంగవులను అలరింప చేసింది. అనంతరం నెల్లూరు గాంధీని శ్రీకాళహస్తీశ్వర లలిత కళ పరిషత్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తీగల వెంకటయ్య, గురునాథం, ముని సుబ్బారెడ్డి, సుజాతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఫాకల్టీ ఆఫ్ సైన్సెస్ డీన్‌గా ఆచార్య రత్నాకరం

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ఫాకల్టీ డీన్ గా భౌతిక శాస్త్ర విభాగానికి చెందిన సీనియర్ అధ్యాపకులు ఆచార్య వై. సి. రత్నాకరం నియమితుల య్యారు. ఈ మేరకు వర్సిటీ అధికారులు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ నియమక ఉత్తర్వులను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి ఆయనకు అందజేశారు. ఆచార్య రత్నాకరం 31 సంవత్సరాలుగా బోధన, పరిశోధన రంగాల్లో విశేష కృషి చేస్తున్నారు. కావలి పిజి సెంటర్ ఎస్ఓగా, విభాగాధిపతి, బిఓఎస్ ఛైర్మెన్ గా పలు బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఎస్వీయూ డెవలప్మెంట్ డీన్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వర్సిటి రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్, అధికారులు, అధ్యాపకులు, పరిశోధకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

కోడిపందెందారులపై దాడులు

- ఎనిమిది మంది అరెస్ట్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండల పరిధిలోని అయ్యవారిపాలెం గ్రామ శివార్లలో కోడి పందేలు నిర్వహిస్తున్న 15 మందిని రూరల్ ఎస్ఐ బ్రహ్మానాయుడు దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో ఐదు పందెం కోళ్లు, 13 బైక్ లు, 9 సెల్ ఫోన్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ బ్రహ్మానాయుడు మాట్లాడుతూ చట్ట వ్యతిరేకంగా ఎవరైనా కోడి పందేలు, జూదం లాంటివి ఆడినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్లు అర్థ నగ్ననిరసన

విశాలాంధ్ర - చిత్తూరు : చిత్తూర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో క్లాప్ ఆటో డ్రైవర్లు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం గాంధీ అర్ధనగ్న దా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నగర కార్యదర్శి ఏ .సత్యమూర్తి, మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు వి.సి. గోపినాద్ లు మాట్లాడుతూనగరపాలక సంస్థలో రెడ్డి ఎంటర్ప్రైజెస్ విజయవాడ వారు కాంట్రాక్టర్ తీసుకొని తడి చెత్త, పొడి చెత్త పేరుతో క్లాప్ ఆటో డ్రైవర్లను నియమించడం విధితమే. క్లాప్ ఆటో డ్రైవర్లకు గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో సంక్రాంతి పం దుగ రోజున వారి కుటుంబాలు పస్తులతో ఉండాల్సిన పరిస్థితిని రెడ్డి ఏజెన్సీ కల్పించడం దుర్మార్గ మన్నారు. ప్రతి నెల జీతాలు సక్రమంగా చెల్లిస్తామని అధికారుల వద్ద ఒప్పందం కుదుర్చుకొని సక్రమ జీతాలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. సంక్రాంతి పండగ పూట క్లాప్ ఆటో డ్రైవర్ కు జీతాలు ఇవ్వకపోవడంతో కడుపు పైన తడి బట్టలు వేసుకునే పరిస్థితిని రెడ్డి ఏజెన్సీ కల్పించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెడ్డి ఏజెన్సీ ,సంబంధించిన అధికారులు జోక్యం చేసుకొని క్లాప్ ఆటో డ్రైవర్లకు ఇవ్వవలసిన 2 నెలల జీతాలను చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో క్లాప్ ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం నాయకులు అజీమ్ భాష, హేమచంద్ర, గిరిబాబు, బాలాజీ, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని సేవలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర - ఇరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణ సాగర్ కుటుంబ సభ్యులతో కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ. విద్యాసాగర్ రెడ్డి, తాహసిల్దార్ సుశీల , పర్యవేక్షకులు శ్రీనివాస్ ,టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిత్యన్నదానంకు రూ.50 వేలు విరాళం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం నిత్యాన్నదానము పథకమునకు ఓ భక్తుడు విరాళంగా రూ.50 వేలను అందించారు. బెంగళూరు వాస్తవ్యులు గౌరన్ మహేశ్వరి వారి కుటుంబ సభ్యు లు శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం నిత్యాన్నదానము పథకమునకు విరాళంగా రూ.50000 లను శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో వితరణగా అందజేశారు. వారికి ఆలయ ఛైర్మన్ ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించి స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజే శారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు చింతామణి పాండు, ఆలయఅధికారులుఏఈఓసతీష్,మాలిక్, విరాళం కౌంటర్ ఇంచార్జి విశ్వనాథం, చరణ్ పాల్గొన్నారు.

కనులపండుగగా గోదాదేవి కళ్యాణ నృత్య రూపకం

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ ఆధ్వర్యంలో తిరుపతి అన్నమాచార్య కళామంలదిరంలో శనివారం ఉదయం నిర్వహించిన గోదాదేవి కళ్యాణం అత్యంత భక్తి రసంగా కనులవిందుగా సాగింది.ధనుర్మాస పర్వదినం పురస్కరించుకుని టీటిడి ప్రతియేడు అన్నమాచార్య కళమందిరంలో ప్రత్యేకంగా 30రోజుల పాటు ప్రవచన కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితి ఇందులో భాగంగా ఈయేడు డిసెంబర్ 16 నుండి ప్రవచనాలను ప్రారంభించారు.ఈ క్రమంలో ధనుర్మాస చివరి రోజైన శనివారం శ్రీవారి ప్రియభక్తురాలైన గోదాదేవికళ్యాణ ఘట్టాన్ని నృత్య రూపకంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతి కి చెందిన కుమారి బానుజ నాట్య బృందం గోదాదేవి కళ్యాణ ఘట్టాన్ని తమ నృత్య ప్రదర్శన తో ప్రేక్షకులను అలరింప చేసారు. కనుల పండుగగా ఆద్యాంతం భక్తి రసం తో సాగిన ఈ ప్రదర్శనతో కళామంలదిరంలో భక్తులు భక్తి పారవశ్యం తో పులకించారు.భానుజ బృందాన్ని అభినందించారు.

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఘనంగా భోగితేరు

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో శనివారం భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. ఇందులోభాగంగా సాయంత్రం శ్రీ ఆండాళ్ అమ్మవారిని, శ్రీకృష్ణస్వామి వారిని భోగితేరుపై కొలువుదీర్చి ఆలయ నాలుగు మాడ వీధుల్లో వైభంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు కర్పూరహారతులు సమర్పించి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. జనవరి 15న మకర సంక్రాంతి సందర్భంగా ఉదయం సంక్రాంతి తిరుమంజనం చేపడతారు. బాలాలయం జరుగుతున్న కారణంగా జనవరి 16న కనుమ రోజు నిర్వహించే పార్వేట ఉత్సవాన్ని టిటిడి రద్దు చేసింది.

జనవరి 16న గోదా పరిణయోత్సవం: శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో జనవరి 16న గోదా పరిణయోత్సవం సందర్భంగా ఉదయం శ్రీ పుండరీకవల్లి అమ్మవారి ఆలయం నుండి మేల్‌ఛాట్ వస్త్రం, పూలమాల ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీ ఆండాళ్ అమ్మవారికి సమర్పిస్తారు. సాయంత్రం శ్రీ గోదా పరిణయోత్సవం వేడుకగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ శ్రీమతి విఆర్.శాంతి, ఏఈఓ శ్రీ రవికుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీ మోహన్ రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రసాదమూర్తిరాజు, భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

ప్రజా వ్యతిరేక జి.ఓ.1ని రద్దుచేయాల్సిందే

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్ . నాగరాజు

జీవో 1ని ప్రతులు భోగిమంటల్లో దగ్ధం

విశాలాంధ్ర - చిత్తూరు : వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన చీకటి జీవో 1 ని రద్దు చేయాలని కోరుతూ సిపిఐ , ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో శనివారం లేనిన్ నగర్ లోని ముత్తు మరియమ్మ గుడి వద్ద భోగి మంటల్లో జీ ఓ 1ప్రతులను సిపిఐ,ప్రజా సంఘాల నాయకులు భోగి మంటలు వేసి దగ్ధం చేశారు.ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా సిపిఐ కార్యదర్శి మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు దేశభక్తులను అరెస్టు చేయడానికి ఉద్యమాలు ఉండకూడదని ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం 1861 లో చట్టం తీసుకొచ్చారని దీనిని మరల జగన్మోహన్ రెడ్డి 75 సంవత్సరాల తర్వాత తీసుకురావడం దుర్మార్గమని విమర్శించారు భారత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఆనాడు ఎమర్జెన్సీ ని ప్రవేశపెట్టి ఓటమిని చవి చూశారు రని గుర్తు చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని, దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారని తొందరలోనే ఆయనకు తగిన బుద్ధి చెప్తారని చీకటి పాలన ముగిస్తుందని ఆయన అన్నారు రాష్ట్రంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు జరుగుతున్నా యని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తారని నెపంతో వాటికి భయపడిన జగన్మోహన్ రెడ్డి చీకటి జి వో 1 ని తీసుకొచ్చారని ఆయన గుర్తు చేశారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చీకటి జి. ఓ.1 ని బేసరత్తుగా వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారుఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడ క పోతే 2024 లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి సీ గోపీనాథ్, లెనిన్‌నగర్ శాఖ కార్యదర్శి కే మని ,మంగసముద్రం హౌసింగ్ కాలనీ శాఖ కార్యదర్శి కే .రమాదేవి, శంషాద్ ,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏ. సత్య మూర్తి, కే విజయ గౌరీ, జమీ లాబీ, హెచ్. బాలాజీ రావు ,కాలనీ నాయకులు చాంద్ బాషా, మార్గ బంధు ,బషీర్ , తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయాన్ని సందర్శించిన మంత్రి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం పాళెం ఆనందగిరి నిలయంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాన్ని శనివారం రాష్ట్ర విద్యుత్ , అడవి భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సందర్శించారు. ఆలయంలో మంత్రి పూజలు చేసి,స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ నిర్వాహకులు రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ తరిగోండ మురళీధర్, రాజా స్వామి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ .ఎస్ రెడ్డి ప్రకాష్, జిల్లా సహకార ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ గోటూరి మురళీమోహన్ రెడ్డి, ఎంపీపీ దేశి రెడ్డి సురేంద్ర నాథ్ రెడ్డి, సర్పంచ్ సరస్వతి, ప్రతాప్ రెడ్డి, ఉషా నర్సింహులు, లక్ష్మీ దామోదర్, ఎంపీటీసీ మంజుల మునస్వామి, పోకల చంద్ర,మాజీ ఎంపిటిసి సురేఖ మునీశ్వర, వైసిపి నాయకులు నాదముని రెడ్డి, గోవిందరెడ్డి, రాయల్ మోహన్, ఎస్. వి రమణ, జూపల్లె నాగరాజ, అమరేంద్ర, ధనుంజయ, రవీంద్రనాథ్ రెడ్డి, శివకుమార్, బొక్క సం విజయ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా భోగి పండుగ

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలంలో శనివారం భోగి పండుగను వైభవంగా జరుపుకున్నారు. వేకువజామున ఇళ్ల ఎదుట భోగి మంటలు వేసి పండుగ వేడుకలను ప్రారంభించారు. గ్రామాల్లోని వీధులలో ఎక్కడ చూసినా పిల్లలు, పెద్దలు భోగి మంటల ఎదుట దర్శనమిచ్చారు.అందంగా ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పెట్టారు.పట్టణాల్లో ఉంటున్న వారు గ్రామాలకు చేరుకోవడంతో సందడి నెలకొన్నది. అనంతరం స్థానమాచరించి ప్రజలు కొత్త బట్టలు ధరించి ఒకరు భోగి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాలలోని ప్రజలు పిండి వంటలు చేసి స్నేహితులు, బంధువులకు పంచిపెట్టారు. గ్రామాల్లో ప్రజలు ఆనందాల నడుమ భోగి పండుగను జరిపారు.

భోగిమంటలలో జీవో 1 ప్రతుల దగ్ధం

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రజా వ్యతిరేక జీవో 1 ని వెంటనే రద్దు చేయాలని టిడిపి నాయకులు చంగ్రాయ ఆధ్వర్యంలో భోగిమంటలో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ 1861 లో స్వాతంత్రం రాకముందు చట్టాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకురావడం అప్రజాస్వామికమని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని, దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారని తొందరలోనే ఆయనకు తగిన బుద్ధి చెప్తారని చీకటి పాలన ముగిసిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, సీనియర్ నాయకులు వాసుదేవ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ మండల కోఆర్డినేటర్ పర్వేజ్, బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంధాని, మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు. జగన్నాథం, బాలు, సత్యరాజు, హరి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సంక్రాంతి సుఖ సంతోషాలను నింపాలి: మాజీ మంత్రి

విశాలాంధ్ర - పలమనేరు : ఈ సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాలలో సుఖ సంతోషాలు నింపాలని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆయన శనివారం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని ఐశ్వర్యాన్ని ఆ భగవంతుడు ఇవ్వాలని సకాలంలో వర్షాలు విరివిగా కురిసి పంటలు బాగా పండి రైతులు సిరిసంపదలతో సుఖంగా ఉండాలని కోరారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే బి.ఆర్ దొరస్వామి నాయుడు వర్ధంతి

విశాలాంధ్ర - కుప్పం: కుప్పం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కుప్పం రెస్కో వ్యవస్థాపక చైర్మన్ దివంగత బిఆర్ దొరస్వామి నాయుడు 23వ వర్ధంతిని కుప్పం బస్ స్టాండ్ కూడలిలో నూ, అదేవిధంగా గుడి పల్లి లో ఆయన అభిమానులు, రెస్కో ఉద్యోగులు, అఖిలపక్ష పార్టీ నేతలు ఆయన తనయుడు డాక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. దొరస్వామి నాయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు అఖిలపక్ష రాజకీయ నాయకులు ఆయన హయాంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రెస్కో చైర్మన్గా ఉన్నప్పుడు చెసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ కుప్పం నియోజ కవర్గ ప్రజలకు మా నాన్న న్ ఆదర్శంగా తీసుకుని సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు, బి.ఆర్.డి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకంలో వైభవంగా గోదాదేవి కల్యాణం

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజ స్వామి వారి ఆలయం నందు శనివారం భోగి పండగ సందర్భంగా ఉదయము గోదాదేవి గ్రామోత్సవం ఉభయదారులు ధనంజయ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వామివారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవస్థానం వారి ఆధ్వర్యంలో వైభవంగా గోదాదేవి కల్యాణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు సతీ సమేతంగా మరియు స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఏ .ఈ .ఓ .విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు కోదండ పాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాలాజీ నాయుడు, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పలమనేరు : చిత్తూరు జిల్లా మాజీ ఎంపీకీ.శే.నూతన కాల్వ రామ క్రిష్ణారెడ్డి 87వ జయంతి వేడుకలు శనివా రం ఘనంగా జరిగాయి. పెద్దపం జాణి మండలంలోని కెలవాతి గ్రామంలో వారి కుటుంబీకులు తాయారమ్మ మాజీ మంత్రి వర్యులు అమరనాథ రెడ్డి రేణుకా రెడ్డి మరి యు శ్రీనాథరెడ్డి అనీషారెడ్డి తదిత రులు స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన స్మృతి వనం వద్ద పూజలు చేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో పలమనేరు, గంగవరం, పెద్దపంజాణి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులకు రివార్డ్ అందించిన సీఐ

విశాలాంధ్ర - పలమనేరు : పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు చేసి పట్టుకోవడం జరిగింది.డీఎస్పీ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పలమనేరు అర్బన్ సీఐ చంద్రశేఖర్ సిబ్బందితో కలిసి మెరుపు దాడులు చేశారు. మొరం పంచాయతీ పరిధిలోని పెంట గ్రామం వద్ద ఉన్న అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే సమాచా రం స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులకు పలమనేరు అర్బన్ సీఐ చంద్ర శేఖర్ చేతుల మీదుగా రివార్డ్ తీసుకున్నారు.అనంతరం చిత్తూరు జిల్లా ఎస్పీ రి శాంత్ రెడ్డికి సిఫారసు కూడా చేశారు. ఈ కార్య క్రమంలో ఎస్సైనాగరాజ్,ఎస్సైసుబ్బారెడ్డి,ఏఎస్ఐ పలణి, వెంకటరత్నం, శివ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1కాపీలు భోగిమంటల్లో దగ్ధం

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ పిలుపు మేరకు భోగి మంటలలో జీవో. నెం.1 కాపీలను వేసి తగులబెట్టి నిరసన తెలియజేసిన టీడీపీ నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కుట్టి, గిరి, నాగరాజా, సుబ్రహ్మణ్యం గౌడు, కోటి, సుధాకర్,శ్రీధర్, లోకేష్, వెంకటరమణ, కిషోర్, మదన్, విజయ్, భాస్కర్,మురళి తో పాటు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం పొలకల పంచాయతీ పి. కట్టకింద పల్లెలో శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో శ్రీజ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు మహిళలకు ముగ్గులు పోటీ పెట్టి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాకాల ఏరియా అధికారి పి. కుమార్ రాజ, పొ లకల సూపర్వైజర్ అనిల్ కుమార్, పాకాల ఏరియా ఎగ్జిక్యూటివ్ నిరోషా మరియు ఎఫ్ .ఈ. ప్రకాష్, మరియు పొలకల పంచాయతీలోని పాలమిత్రాలు పాల్గొన్నారు.

వినాయకుని సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్

విశాలాంధ్ర - ఐరాల : స్వయం వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ కే .చిన్నారెడ్డి కానిపాకం విచ్చేశారు. వారిని ఆలయ ఈవో వెంకటేశు, చిత్తూరు ఆర్డీవో రేణుక, ఐరాల తా హసిల్దార్ సుశీల స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు కోదండ పాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాలాజీ నాయుడు ,బాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంధోత్సవం

విశాలాంధ్ర - కార్వేటినగరం: పోలీస్ స్టేషన్ సమీపంలో వెలసి ఉన్న హజరత్ సయ్యదా సబ్దర్ అవులియా జవాలివారి గంధోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి 8 గంటలకు మేళతాళాలు, బాణసంచాలు పేలుస్తూ పకీరుల విన్యాశాలతో అంగరంగ వైభవంగా గంధాన్ని ఊరేగించారు. అనంతరం దర్గకు చేరుకుని ఫాతెహా నిర్వహించారు. ఈ క్రమంలో భాగంగా దర్గాను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి గంధం ఫాతెహాను తిలకించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు. ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

మార్కెట్‌యాడ్ కాంపౌండ్ వాల్ పనులను పరిశీలిస్తున్న ఏఎంసి చైర్మన్

విశాలాంధ్ర - పలమనేరు : నియోజకవర్గ పరిధిలోని శనివారం 14-01-2022 ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి రాయల్ పేట వద్ద నూతనగా మార్కెట్ యార్డు యొక్క కాంపౌండ్ వర్క్ పనులను పరిశీ లించడం జరిగినది.త్వరగా ఈ పనులు పూర్తయితే రైతులకు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడు తుంద న్నారు. అదేవిధంగారైతులకు ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా భోగి పండుగ

విశాలాంధ్ర - పలమనేరు : భోగి పండుగ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వి.కోట లోని పత్రపల్లి గ్రామం నందు ఇంటివద్ద కుటుంబ సభ్యులతో కలసి సాంప్రదాయ బద్దంగా" భోగి మంటలు" నిర్వహించి భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... భోగిమంటలతో మీ సమస్యలన్నీ మటుమాయం కావాలి.మీ ఇంట భోగ భాగ్యాలు రావాలని తెలిపిన పిదప అయ్యప్పస్వామి ఇరుముడి కట్టుకొని సదుం మండలంలోని అయ్యప్ప స్వామి గుడికి వెళ్లి ఇరు ముడి చెల్లించివిశేషపూజలందుపాల్గొనిన చిత్తూరు జడ్పీ చైర్మన్ జి .శ్రీనివాసులు అలియాస్ వాసు తెలిపారు.

ఘనంగా మాజీ ఎంపీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు మాజీ శాసనసభ్యులు చిత్తూరు మాజీ ఎంపీ స్వర్గీయ ఎన్ రామకృష్ణారెడ్డి జయంతి వేడుకలను పార్టీ నాయకులు ఎన్ శ్రీనాథ్ రెడ్డి మాజీ టిడిపి ఇన్చార్జ్ ఎన్ అనూష రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ నాయకులు శ్రీనాథ్ రెడ్డి అనుష రెడ్డి మాజీ ఎంపీ విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి భారీ కేకులు కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచి పెట్టి నిరుపేదలకు అన్నదానం నిర్వహించడం జరిగింది అనంతరం పార్టీ నాయకులు శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గం లోనే కాకుండా చిత్తూరు జిల్లాలో మాజీ ఎంపీ రామకృష్ణారెడ్డి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడం జరిగిందని ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రవేశం చేయించడం జరిగిందని బడుగు బలహీన వర్గాలకు జిల్లా పరిధిలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అనేక కాలనీలు ఏర్పాటు చేసి ఇల్లు హక్కుచట్టం కింద ప్రభుత్వం ద్వారా ఇల్లులు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు ఆనాడు ఆయన చేసిన అభివృద్ధి నేటికి కూడా జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అందుబాటులో ఉందని పేర్కొన్నారు అలాంటి మహోన్నత వ్యక్తి అడుగుజాడల్లో నేటి సమాజం ముందుకు వెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపిరూరల్ పార్టీ అధ్యక్షుడు రమణ రాష్ట్ర టిఎన్ టి యు సి నాయకులు జెల్లి మనోహర్ మాజీ జెడ్పిటిసి రత్నమ్మ అనిల్ కుమార్ రెడ్డి ప్రసాద్ చంద్ర అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 16న గ్రీవెన్స్ డే రద్దు: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు : ఈనెల 16 న సోమ వారం కనుమ పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడం తో జిల్లా సచివాలయం లో నిర్వహించే గ్రీవెన్స్ డే ను రద్దు చేసినట్టు కలెక్టర్ హరి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ,ఈవిషయాన్ని అర్జీదారులు గమనించి దూర ప్రాం తా ల నుండి జిల్లా సచి వాలయానికి రావద్దని జిల్లాకలెక్టర్ తెలిపారు.

ప్రతి ఇంటా భోగి మంటలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : నూతన సంవత్సరంలో మొట్ట మొదటి హిందువులు జరుపుకునే భోగి సంక్రాంతి నీ శనివారం ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా చిన్న పెద్ద తారతమ్యాలు లేకుండా వేకువజామున ఇంటింటా భోగి మంటలు వేశారు. అలాగే తలంటి స్నానం చేసి నూతన దుస్తులను ధరించారు. మహిళలు గొబ్బిలతో సూపర్‌లను ఆకట్టుకున్నారు. ప్రతి వాకిట్లో రంగురంగుల ముగ్గులతో నిండిపోయింది. భోగి మంటలను పోటా పోటీకి వేసి ఆనందంగా సంతోషంగా జరుపుకున్నారు.

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్

చిత్తూరు నగర పాలక సంస్థ

ఆర్.ఓ.సి.నెం. 3853/A1/2018. తేది: 12.01.2023.

వేలము ప్రకటన

చిత్తూరు నగర పాలక సంస్థనకు సంబంధించిన వివిధ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఖాళీగా వున్న ఈ దిగువ తెలిపిన షాపు రూములను నిర్ణయించిన నెలసరి అద్దెపై వాపసు చేయని గుడ్విల్ పద్ధతిపైన తేది. 18.01.2023 ఉదయము 11.00గంటలకు చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయమునందు బహిరంగ వేలము నిర్వహించబడును.

1. A.S.M. కాంప్లెక్స్ 2. M.S.R కాంప్లెక్స్ 3. గుర్రప్ప నాయుడు షాపింగ్ కాంప్లెక్స్, 4.ఫిష్ మార్కెట్, 5. NTR బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్ మరియు ఖాళీ స్థలములు.

వ.నెం.	షాపింగ్ కాంప్లెక్స్ పేరు	షాపు రూము నెం/కేటగిరి	ప్రస్తుత మార్కెట్ విలువ నెలసరి	సమర్పించవలసిన సాల్వెన్సీ
1.	A.S.M. కాంప్లెక్స్	కింది అంతస్తునందలి ఖాళీగా వున్న షాపు రూము నెం. 18	9138/-	రూ. 100000/-
		మొదటి అంతస్తు నందలి ఖాళీగా వున్న షాపు. రూము నెం. 76	9138/-	రూ. 100000/-
2.	M.S.R కాంప్లెక్స్	మొదటి అంతస్తు నందలి ఖాళీగా వున్న షాపు రూములు: 26,42,44,47	19,500/-	రూ. 100000/-
3.	గుర్రప్ప నాయుడు షాపింగ్ కాంప్లెక్స్	మొదటి అంతస్తు నందలి ఖాళీగా వున్న షాపు రూము నెం. 5.	7810/-	రూ. 100000/-
4.	ఫిష్ మార్కెట్	ఖాళీగా వున్న షాపు రూములు 3,6,7,8,9,10,11,14,15,16,17,18 19,21,23,24,25.	2929/-	రూ. 100000/-
5.	NTR బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్	ఖాళీగా వున్న షాపు రూములు: 1,2,3,4,5	3222/-	రూ. 100000/-
6.	కొంగారెడ్డి పల్లి పూల మార్కెట్ దగ్గర.	7x40=280 అడుగులు ఖాళీ జాగా అద్దెకు ఇవ్వబడును	మార్కెట్ విలువ ప్రకారం	రూ.100000/-
7.	NTR గవర్నమెంటు జూనియర్ కాలేజ్ పక్కన	15x50=750 అడుగులు ఖాళీ జాగా అద్దెకు ఇవ్వబడును	మార్కెట్ విలువ ప్రకారం	రూ.100000/-

ఆసక్తి గల పాటదారులు బహిరంగ వేలమునకు డిపాజిట్ మొత్తము తేది.17.01.2023 సాయంత్రము 5.00 గంటల లోపల 6నెలల నెలసరి అద్దెను డిపాజిట్ గాను మరియు 6నెలల అద్దెను వాపసు చేయని గుడ్విల్ మొత్తముగా చెల్లించి మరియు సాల్వెన్సీ సర్టిఫికేటు అందజేయవలెను.

1. నిర్ణయించిన ధరావత్తు మొత్తమును నగరపాలక సంస్థ కార్యాలయ ఖజానాలోని/కమిషనరు వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో గాని చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

2. నిర్ణయించిన సాల్వెన్సీ/బ్యాంకు గ్యారెంటీని సమర్పించవలయును. మరిన్ని వివరములకు నగరపాలక సంస్థ కార్యాలయము పనివేళలలో రెవిన్యూ విభాగము నందు రెవిన్యూ అధికారి వారిని సంప్రదించవచ్చును.

కమీషనరు, చిత్తూరు నగరపాలక సంస్థ

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా



రైతుల భూముల్లో హైవే రోడ్లు సరే ...

నష్ట పరిహారంలో కోతలెందుకు

- సిపిఐ జిల్లాకార్యదర్శి మురళి

విశాలాంధ్ర - ఏర్పేడు : సీతారాంపేట నుండి మేర్లపాకం దాకా ప్రభుత్వాలు హైవే రోడ్లను నిర్మిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే దీనిని సిపిఐ పార్టీ కూడా స్వాగతిస్తుంది. అయితే సీతారాంపేట నుండి మేర్లపాకం దాక భూములు ఇచ్చిన రైతులను మోసం చేస్తే మాత్రం చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ప్రభుత్వానికి హెచ్చరిక తెలిపారు.శనివారం ఉదయం 10 గంటలకు సీతారామ పేట దగ్గర నేషనల్ హైవే రోడ్డుకు సంబంధించి ప్రభుత్వానికి పొలాలు ఇచ్చిన రైతులను ఆయన పరామర్శించారు. అలాగే వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. రైతులు పడుతున్న బాధలు విని ప్రభుత్వానికి ఒక్క మాట గుర్తు చేశారు. రైతుల జోలికొచ్చిన బిజెపి ప్రభుత్వానికి ఏ గతియితే పట్టిందో అదే గతి మన రాష్ట్ర ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు. నేషనల్ హైవే రావడం వల్ల ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందని 180 ఎకరాలు ప్రభుత్వానికి అందజేస్తే ప్రభుత్వమేమో 2013 భూమి రేటు ధర ప్రకారం రైతులకు నష్టపరిహారం కట్టిస్తామన డంలో కొంచమైన అర్థం ఉందా అని ప్రశ్నించారు. మీరమ్మేటప్పుడైతే ఈ దినము రేటు ఎంతుందో అంతనా రైతుల భూములు కొనుక్కోవాలంటే 2013 లెక్కల కొద్దిగైనా ఈ ప్రభుత్వాలకు బుద్ధుందా అని హేళన చేశారు. ఏ మాత్రం రైతుల పట్ల ప్రభుత్వాలకి చిత్తశు ద్ధి ఉంటే 2023 ప్రకారం వారి భూమి రేటు ఎంత అయితే ఉం టుందో అంత రేటు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాలాస్త్రి నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి జన మాల గురవయ్య మాట్లాడుతూ అదేవిధంగా ఇప్పుడు పండించుకుంటున్న భూములకు నీరు రావడానికి ఉన్న కాలువలు అన్నిటిని కూడా పూర్తిగా మూసివేశారు. ప్రభుత్వాలకి ఇదెక్కడి న్యాయమన్నారు. రైతులు మాకు అన్యాయం జరిగిందని కోర్టుకు వెళితే వారు ఈ నెల 27 వరకు ఎటువంటి నిర్మాణాలు కూడా జరగకూడదని ఆదేశాలు జారీ చేసినప్పటికీ రైతులను పోలీసుల చేత భయభ్రాంతులకు గురి చేస్తూ వారిని ఇబ్బంది పెట్టడం మానుకోవాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీగా పోరాటానికి రూపకల్పన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సిపిఐ నాయకులు మురళి బాలాజీ,మనీ,మహేంద్ర,ఈశ్వర్,నాగమణి,ప్రసాద్,యమునా ,మణికంత తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని కూరగాయల మార్కెట్ ను ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు తాత్కాలిక కూరగాయల మార్కెట్ ను శనివారం పరిశీలించారు. వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే నిర్మాణంలో ఉన్న కూరగాయల మార్కెట్, రైతు బజార్ లను పట్టణ ప్రజలకు అంకితం చేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట వైసీపీ మైనారిటీ నాయకులు పఠాన్ అజీజ్ ఖాన్, వైసీపీ నాయకులు ఉన్నారు.

గాయపడిన వైసీపీ నాయకులకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం చెన్నూరు గ్రామం వైసీపీ నాయకులు రాజేష్, శంకరయ్యలు ఇటీవల శబరిమలై వెళ్లి వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. శనివారం నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ రావు వారి నివాసానికి వెళ్లారు. గాయపడిన వైసీపీ నాయకుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

గూడూరులో రిలయన్స్ స్మార్ట్ బజార్ ప్రారంభం

విశాలాంధ్ర - గూడూరు :గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న పీఎస్ఆర్ మాల్ లో నూతనంగా ఏర్పాటైన రిలయన్స్ స్మార్ట్ బజారును శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పోణకా దేవసేనమ్మ, ప్రముఖ పారిశ్రామికవేత్త, వైకాపా నేత పోణకా శివకుమార్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అభిషిక్తా రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మైథిలి హాస్పిటల్ అధినేత డాక్టర్ రమణ బాబు , డాక్టర్ మైథిలి , మురళీమోహన్ రాజు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. స్మార్ట్ బజార్లో ఏర్పాటు చేసిన వివిధ రకాల వస్తువులను పరిశీలించి పలు వస్తువులను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ మాట్లాడుతూ గూడూరులో రిలయన్స్ స్మార్ట్ బజార్ ఏర్పాటవడం శుభపరిణామమన్నారు. అభివృద్ధి చెందుతున్న గూడూరుకు ఇదో తార్కాణమన్నారు. రిలయన్స్ మార్ట్ లో తక్కువ ధరలతో వస్తువులు లభిస్తాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కోదండరామయ్య, సుకన్య, నాసిన నాగులు, శాంతి, శశికళ, గోపాల్ యాదవ్, హాషిం, ముని, సాయి, శివాభి ఛానెల్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేషను కలిసిన గూడూరు టీడీపీ యువత ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు ఆర్ఎస్ కే.సద్దాం హుస్సేన్ శనివారం నారావారిపల్లిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. లోకేష్ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గూడూరు పట్టణ రాజకీయ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పార్టీకి యువత వెన్నముక లాంటివారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. ఆయన వెంట యువత సభ్యులు ఉన్నారు.

గూడూరు సమీపంలో రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర - గూడూరు : తిరుపతి జిల్లా చెన్నూరు గ్రామానికి చెందిన చిన్నారెడ్డి గూడూరుకు ద్విచక్రవాహనంపై బయల్దేరాడు. కందలి గ్రామానికి చెందిన బాలిపాక శ్రీనివాసులు అనే ఆటో డ్రైవర్ రాంగ్ రూట్లో వచ్చి చిన్నారెడ్డి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. చిన్నారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కూడా గాయపడ్డాడు. గాయపడిన ఇద్దరినీ ఆటోలో గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

తప్పుడు కేసులతో సభలను నియంత్రించలేరు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం భోగి మంటలు నిర్వహించారు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి సుధాకర్ నాయుడు, మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న గుడ్డి చట్టాలు అమలతో సభలను అడ్డుకోలేరని విమర్శించారు నేటి పాలకులకు ప్రజలు బుద్ధి చెప్తారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేధర కార్పొరేషన్ మాజీ చైర్మన్ సుందరయ్య, పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సముద్రాల సుధాకర్ నాయుడు, ముని రాజా, భాస్కర్ యాదవ్, దిలీప్, నరసింహులు, దాము ,రాఘవయ్య ,పెంచలయ్య ,శశి,భూపయ్య ,భద్రయ్య, మనీ,శేఖర్ , గోపినాయుడు, మొదలగు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

చీకటి నెంబర్ వన్ జీవో ను రద్దు చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండలం జంబుగోళలం గ్రామంలో సిపిఐరాష్ట్ర నాయుకులు పిలుక మేరకు వైకాపా ప్రభుత్వం తీసుకువచ్చిన నెంబర్ వన్ జీవోను భోగి మంటల్లో చీకటి నెంబర్ వన్ జీవోను రద్దు చేయాలని శనివారం జరిగిన భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు.సిపిఐ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య మాట్లాడుతూ ఉద్యమాలను అణచివేయడం కోసమే ఈ చీకటి జీవో అన్నారు, ప్రవేశపెట్టి చీకటి జీవోను రద్దు చేసే వరకు పోరాటం ఆగదన్నారు, ముఖ్యమంత్రి చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపెడతారన్న దురుద్దేశంతో ముఖ్యమంత్రి జీవో నెంబర్ వన్ పేరు మీద బ్రిటిష్ కాలం నాటి జీవోను బయటకు తీశాడని వారు విమర్శించారు. ప్రజల హక్కులను కాలరాసేందుకు తెచ్చిన జీవో 1ను రద్దు చేయాలని స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రం కావాలని పోరాటం చేశారని ఆనాడు బ్రిటీష్ ప్రభుత్వం 1861 చట్టం తీసుకొచ్చారని నేడు ముఖ్యమంత్రి హిట్లర్, ముసోలిన్ వారసత్వంగా తీసుకుని చీకటి జీవో పోరాటాలకు భయపడి ఈ నల్ల జీవో తెచ్చారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. జగదీష్ .విజయ్ కుమార్ .యశ్వంత్. జానకి రామయ్య. పట్టాభి పాల్గొన్నారు

పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట కలవడం అద్భతం

పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమావేశం - విద్యనేర్పిన గురువులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఇరవై ఐదు ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట కలవడం అద్భుతమని ఉపాధ్యాయులు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 98-99 విద్యా సంవత్సరం పదవ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పూలమాలలతో కండువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం ఉపాధ్యాయుల వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు.1998బి1999 సంవత్సరాలలో 10వ తరగతి పూర్తి చేసి నేడు వివిధ రంగాలలో పనిచేస్తూ ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. పూర్వ విద్యార్థుల సమావేశం లో చదువుకున్న విద్యార్థులు అందరూ వారు చదివిన రోజులు గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమని గుర్తుపెట్టుకుని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. 25 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట కలవడం అద్భుతమని ఉపాధ్యాయులు అన్నారు. అంతరం అందరూ కలిసి సహబంతి భోజనాలు చేశారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు పండుగ సామాగ్రిని పంపిణి చేసిన కలవగుంట భరత్‌రెడ్డి

- భరత్ రెడ్డిని సన్మానించిన గ్రామస్తులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి.. గొట్టుపూడి ఎస్టీ కాలనీ, కొండరాజు పల్లి గ్రామాలలో పేద ప్రజలకు చికెన్, కోడి గుడ్లు, సన బియ్యం, బెల్లం, చక్కర, సేమియా, సగ్గుబియ్యం, సోప్లు,మీరపూడి, పసుపు పొడి, నిత్యవసర కిట్లను, పిల్లలకు బిసెట్స్, చాకోలెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ పండగ మన ఇంట్లోనే కాకుండాపేదల ఇళ్లల్లో కూడా బాగా జరగాలని ఉద్దేశంతో ఈ చిన్న సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన కలవగుంట భరత్ రెడ్డిని గ్రామస్తులు అందరూ ఘనంగా సన్మానించారు. మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందినందుకు గ్రామస్తులు అభినందించి మరిన్ని పదవులు పొందాలని దీవిం చారు. ఈ కార్యక్రమంలో బేబీ పి.హిత్రిక, బేబీ మైథిలి, మహేష్ నాయుడు, గాలి ధనుంజయ నాయుడు, పోలవరం సుబ్రహ్మణ్యం, సిహెచ్ రాము, పరుశురాం, నవీన్,శ్రవణ్, వెంకటరామయ్య, కనుమూరు రాజశేఖర్, వెంకటేష్, వెంకటరామయ్య, చెంచయ్య, రమేష్, రవీంద్ర, వెంకటరమణ, పద్మమ్మ, నిర్మల, సుమలత, కుప్పయ్య, కిష్టయ్య, సరోజినమ్మ, సుబ్బమ్మ, వెంకటసుబ్బయ్య, వెంకటయ్య, రవి, బాబు, శ్రీను, మణికంత, ధన, నితీష్, తదితరులు పాల్గొన్నారు.

ఎం కొత్తపల్లి లేఔట్‌ను పరిశీలించిన ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వాటిలో మౌలిక సదుపాయాల కొరకు సుమారు 35 వేల కోట్లు పైన బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కె భాస్కర్ నాయుడు అన్నారు.శనివారం భోగి రోజున ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుపతి అర్బన్‌లోని ఎం .కొత్తపల్లి లేఔట్‌ను ఈ ఈ హౌసింగ్ చంద్రశేఖర్ బాబుతో కలిసి పరిశీలించి జరుగుతున్న పనులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం లబ్దిదారులతో మాట్లాడుతూ అర్హులైన ఇల్లు లేని పేదలందరికీ ఇంటి యజమానిగా చేయటానికి ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టారని అన్నారు. లేఅవుట్లలో హాస్పిటల్, పాఠశాల, పార్క్, త్రాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, అంతర్గత రోడ్ల ఏర్పాటు తదితర వసతులతో జగనన్న కాలనీలు ఒక మినీ టౌన్షిప్‌లా ఏర్పడుతున్నాయని తెలిపారు. లబ్ధిదారులు జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ళ నిర్మాణాలపై, ఏర్పాటు అవుతున్న వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు.

భోగి మంటలో ప్రజా వ్యతిరేక జీవో నెం1

- చిత్తూర్ పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాలిటీ,మొదటి వార్డు, మిట్టపల్లూరు గ్రామంలో చిత్తూర్ పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి భోగి మంటల్లో జీవో నెం.1 కాపీలను గ్రామస్థులుతో కలిసి తగలబెట్టారు,ఈ సంధర్భంగా షణ్ముగ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయారని యువకులకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించలేదని, రాష్ట్రంలో నడుస్తున్న టువంటి ఫ్యాక్టరీలను కూడా తమకు కప్పం కట్టాలని వేధించడం వలన ఎన్నో ఫ్యాక్టరీలు మన రాష్టానికి నుండి పక్క రాష్ట్రాలకు తరలి వెళ్లిపోయాయని, రైతులు నిలువెత్తు మోసం చేస్తూ కనీసం పండించిన పంటకు కూడా గిట్టుబాటు ధరను కల్పించలేని దద్దమ్మ ప్రభుత్వం ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని ఎద్దేవా చేశారు, అలాగే రాష్ట్రంలో మహిళల మీద ఎన్నో అఘాయిత్యాలు జరిగినా కనీసం వారికి రక్షణ కూడా కల్పించలేని ముఖ్యమంత్రి ఈ జగన్మోహన్ రెడ్డి అని ఈ రాష్టానికి పట్టిన చీడ పీడ లాంటి వైసీపీ ప్రభుత్వం దిగిపోవాలంటే, రాబోయే సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకిఓట్లేసి నారాచ ంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి రావాలని కోరుకుంటూ ప్రజలందరికీ భోగ భాగ్యాలనిచ్చే భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో చిత్తూర్ బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, మొదటివార్డు అధికార ప్రతినిధి కుప్పారెడ్డి, అర్ముగరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, గణపతి ,కన్నయ్య, అర్జున్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ఎర్రమట్టి తరలిస్తే క్రిమినల్ కేసు

- తాసిల్దార్ ప్రమీల

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండల కేంద్రంలోని ఎరికుంబట్టు గుట్ట భీమన చెరువు గుట్ట కళ్యాణపురం గుట్ట ఎక్కడ అయినా ఎర్ర మట్టి తరలిస్తే ప్రభుత్వ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నారాయణవనం తాసిల్దార్ ప్రమీల విలేకరు కు సుందర సమాచారం తెలిపారు జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ ఆదేశం వారు మేరకు జెసిపి టాక్టర్లను సీజ్ చేయడం జరిగింది వారిపై ప్రభుత్వ చట్టపరమైన చర్యలు లేదా క్రిమినల్ కేసు కూడా నమోదు చేస్తామని తెలిపారు స్థానికులు సమాచారం అందించాలని రెవెన్యూ శాఖ వారికి మండలంలో ఉన్న అధికారులు ప్రతినిధులు స్థానికులు గ్రామస్తులు అధికారులకు సహాయ సహకారాలు అందించాలని తెలియజేస్తున్నాను.

నిజాయితీని చాటుకున్న టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని వాసవి నగర్ లో నివాసముంటున్న దంపతులు ఇరువురు పండగ సందర్భంగా ద్విచక్ర వాహనము పై బజారుకు వెళ్తుండగా తిరుపతి రోడ్ లో ద్విచక్ర వాహనం నుండి బ్యాగ్ కింద పడిపోయినది. ఆ దంపతులు ఇరువురు తీసుకోకుండా ఇంటికి వెళ్లిపోయారు. ఇంటికి తిరిగి వెళ్లి బ్యాగ్ కనపడలేదని అయోమయంలో బాధలో ఉండగా, అదే క్రమంలో ఉదయం రోడ్డుపై టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేలు వెళుతుండగా ఆ బ్యాగ్ ను తీసుకొని ఆ బ్యాగులో చూడగా ఇంటి తాళాలు, విలువైన సెల్ ఫోను, 3000 రూపాయల నగదు, గుర్తించాడు. కొంత సమయం అటుగా ఓ దుకాణంలో కూర్చుని ఆ సెల్లు బయటి తీయగా ఆదంపతులు ఆ ఫోన్ కి ఫోన్ చేశారు. అయ్యా ఈ మొబైల్ నాది, బ్యాగు ద్విచక్ర వాహనం నుండి పడిపోయినది దయచేసి మా బ్యాగు మాకు ఇవ్వవలసిందిగా కోరారు. వేలు పలానా దుకాణా దగ్గరికి రండి , పిలిపించి ఆ బ్యాగు వారికి అందజేశారు. ఆ దంపతుల సంతోషంతో టిడిపి ఎస్సీ సెల్ వేలుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

స్మశాన వాటికకు మోక్షం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని చల్లకాలువ సమీపంలో ఉన్న హిందూ అఅస్మశానవాటికను మున్సిపల్ కమిషనర్ సుందరంగా తీర్చిదిద్దారు. గత కొన్నేళ్లుగా స్మశాన వాటికలో వెళ్లేందుకు కూడా వీలులేని విధంగా ఉండేది. ఇటీవల సీపీఐ నాయకులు, మీడియా ప్రతినిధులు ఈ విషయాన్ని ఆర్డీఓ కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మున్సిపల్ కమిషనర్ కు స్మశానవాటికను శుభ్రం చేయించాలని సూచించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్ జేసీబీతో చెట్లను తొలగించారు. పారిశుద్ధ్య కార్మికులతో స్మశాన వాటికను శుభ్రం చేయించారు. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆర్డీఓ కిరణ్ కుమార్, కమిషనర్ సాయినాథ్ కు కృతజ్ఞతలు తెలిపారు.